694) లలిత

ప॥ ఏల వెట్టిసేయించే విందున నీకేమివచ్చె । కాలము కర్మముచేత గప్పేవు లోకులను ॥

చ॥ బద్ధులమాటలాడి భ్రమయించి రేపల్లెలో । ముద్దులు చూపి వెన్నలు ముచ్చిలినట్టు ।
కొద్దిమాలినకర్మము కొంత మాకు గడియించి । వద్ద నిన్ను గానివానివలె దాగవలెనా ॥

చ॥ మఱి పాండవులకు నెమ్మది వావులటు చెప్పి । మెఱగి యిందరిలోన మొక్కినయట్టు ।
కుఱకుఱదైవాల గొందరను గడియించి । యెఱిగి నెఱుగనట్టె యేమిసేసేవయ్యా ॥

చ॥ వర మడుగగబోయి వడి ఘంటాకర్ణునికి । యిరవుగ మోక్షవరమిచ్చినయట్టు ।

***************************************************************************



***************************************************************************

తిరమై శ్రీవేంకటాద్రి దిరువారాధన గొని । వరుస నీదాసులకు వరమిచ్చేవయ్యా ॥